క్లుప్తంగా

పెన్నానదికి జలకళ



వరద నీటితో నిండిన పెన్నానది

సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం లోని పెన్నానదిలో గురువారం తెల్లవారు జాము నుంచి నీరు ప్రవహిస్తుండటంలో పెన్నాకు జల కళ వచ్చింది. వర్షాలు సక్రమంగా కురవక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పెన్నా పరివాహక ప్రాంతాల రైతులకు చెందిన వ్యవ సాయ బోర్లలో నీరు లేక ఇబ్బందులు పడ్డారు. ఇటీవల వర్షాలు కురవడం,పెన్నాకి వరద నీరు వచ్చి చేరడంతో నదీ ఒడ్డున ఉన్న గ్రామాల్లో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రేషన్ కోసం అవస్థలు



రెడ్డిపల్లి రేషన్ షాపు వద్ద రేషన్ బియ్యం కోసం వేచి ఉన్న ప్రజలు

పుల్లంపేట : మండలంలోని అనంతంపల్లిలో రేష న్‌బియ్యం కోసం తెల్లకార్డు లబ్ధిదారులు అవ స్థలు పడుతున్నారు.జగనన్న ప్రభుత్వంలో రేషన్ బియ్యం ఇంటివద్దకే అందించేవారు. ప్రస్తుతం రెడ్డిపల్లి పేటకు వెళ్లాల్సి వస్తోంది. సుమారు ఒక టిన్నర కిలోమీటరు దూరం కాలినడకన రే వెళ్లాల్సి వస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రేషన్ బియ్యాన్ని వారివారి గ్రామాల్లో అందేలా చూడాలని రేషన్ లబ్ధిదారులు కోరుతున్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు పట్టణం లోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు బండాత్మకూరు సతీష్ శర్మ అభిషేకాలు, అర్చ నలు జరిపారు. రాత్రి ఊంజల్, పల్లకీ సేవలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న చంద్రశేఖర్

రైల్వేకోడూరు అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐ టీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ కక్ష సాధింపులతో కార్మికులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఉచిత ఇసుక పాలసీ ఇంతవరకు అమలులోకి రాలేదని, దీంతో భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బెరైటీస్ మిల్లులు తెరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, ఎం సుబ్బరామయ్య, యానాదయ్య, శ్రీనివాసులు, ఆనంద్, హరిప్ర సాద్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు వేయించండి సారూ



ఈఓపీఆర్‌డీకి వినతిపత్రం ఇస్తున్న మహిళలు

సుండుపల్లె : పెద్దినేని కాలువ గ్రామ పంచాయ తీలోని ఈడిగపల్లె, కొత్తపల్లె, బెస్తపల్లెలో అధ్వా నంగా ఉన్న రోడ్లు బాగు చేయాలని జనసేన వీర మహిళ సుగుణమ్మ డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఈఓపీఆర్‌డీ సురేష్‌బాబుకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నిధులు మం జూరు చేసి సీసీ రోడ్లు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతమాని లక్ష్మీదేవి, సావి త్రమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఔషధశాస్త్రం పరిశోధనపై అవగాహనసదస్సు



మాట్లాడున్న ప్రొఫెసర్ ఈశ్వర్‌కుమార్

రాజంపేట: అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ఔషధశాస్త్రం పరిశోధనపై గురువారం అవగా హన సదస్సు నిర్వహించారు. విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ ఫార్మసూటికల్ సైన్స్ ప్రొఫెసర్ ఈశ్వర్‌కుమార్ ఫార్మసీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధ నాణ్యత రంగంలో ఫార్మ కాలజీ విభాగం గొప్పదన్నారు. ప్రిన్సిపాల్ స్వర్ణలత మాట్లాడుతూ ఔషధాన్ని, వాటి పారి ష్రషన్ కనుకొన్న తర్వాత వాటిని మానవ శరీరంలో పనితనం నిర్దేశించక ముందు ఔషధ గుణాలను జంతువులపై ప్రయోగిస్తారన్నారు. జంతువులపై పరిశోధన అనే భావం పూర్తిగా ఫార్మకాలజీ వారు చేసే పరిశోధన అన్నారు. సదస్సులో డాక్టర్ ద్వార కనాథరెడ్డి, ప్రదీప్‌కుమార్, సూర్యప్రకాశ్‌రెడ్డి, చిన్నికృష్ణయ్య, సుధాకర్‌లు పాల్గొన్నారు.

చేనుకందని నీరు.. రైతు కంట కన్నీరు

- రైతును కరుణించని వరుణుడు
- వాడిపోతున్న పంట పొలాలు
- ప్రభుత్వం ఆదుకోవాలంటూ విన్నపాలు
- ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలంటున్న వ్యవసాయ అధికారులు

లక్కిరెడ్డిపల్లె : అసలే కరువు ప్రాంతం. ఖరీఫ్‌లో కాస్త వర్షాలు కురిస్తే ఏడాదికయ్యే వరి ధాన్యం తోపాటు ఖర్చుల మేర వేరుశనగ పంట సాగు చేసుకుని జీవనం సాగించే ఈ ప్రాంత రైతులకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ పూర్తి నిరాశను మిగిల్చింది. అరకొర సాగు చేసుకున్న వేరుశనగ పంట కాస్త ఇప్పటికే వాడిపోయింది. వరినాట్లు వేసుకునే రైతు లకు వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోయి బోరుబావులు సైతం బోరున విలపిస్తు న్నాయి. దీంతో రైతన్న నింగికేసి చినుకు జాడ కోసం వరుణ దేవుడా కరుణించి కాపాడవయ్యా అంటూ వేడుకుంటున్నాడు. పంట సాగుకు సాయం అందించే ప్రభుత్వం కాస్త వెనుకడుగు వేయడంతో పెట్టుబడి అయినా వస్తుందా అని రైతన్న ఎదురు చూస్తున్నాడు. కరువు కోరల్లో చిక్కు కున్న రైతన్నకు ఈ ఏడాది చివరకు నిరాశే మిగిల్చేం దుకు ప్రకృతి ప్రకోపం చూపిస్తుంది. దీంతో రైతన్న దిక్కుతోచని దీన స్థితిలో దిగాలు పడిపోయాడు. రెండేళ్లుగా వర్షాలు లేక రైతన్న అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. ఈ ఏడాదైనా ఖరీఫ్‌లో వర్షాలు కురుస్తాయనే ఆశతో మండలంలోని అన్ని గ్రామా లలో వేరుశనగ, కందితోపాటు వరినాట్లు వేసుకోవ డానికి ముందుగానే నారు పోసుకున్నారు. ఈ ఏడాది జూన్ మొదటి వారంలో పదనుపాటు వర్షం పడటంతో ఆశలు చిగురించి రైతన్న సేద్యం చేసుకుని పంట సాగు పూర్తి చేసుకున్నాడు. తీరా రెండు నెలల అవుతున్నా చినుకు జాడ లేకపోవడం తో చేసేదేమీలేక నిరాశ చెందుతున్నాడు. చెరువులు,



వర్షాభావ వరిస్థితులు నెలకొనడంతో వాడిపోతున్న వేరుశనగ పంట



సయమం దాటిపోవడంతో ముదిరిపోయిన వరినారు

కంటలు, వాగులు, వంకలు చినుకు లేక ఒట్టిపోయి దర్శనమిస్తున్నాయి. బోరు బావుల కింద సాగైన పంటలు కాపాడుకోవడానికి ఆరుతడులుపై దృష్టి సారించిన రైతన్నకు చివరకు నిరాశే ఎదురయ్యే పరి స్థితిలో కనిపిస్తున్నాయి.

పాడి రైతుకు తప్పని తిప్పలు

చాలా గ్రామాలలో రైతులు పాడిపై దృష్టి సారించి జీవనం సాగిస్తున్నారు. పరిస్థితులు మరోవారం పదిరోజులు ఇలానే కొనసాగితే చివరకి పాడి రైతుకు పశుగ్రాసం కొరత ఏర్పడక తప్పదు అనే భావనలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక పోతే గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు, ఎద్దులకు పశుగ్రాసం కొరత ఏర్పడనుండటంతో ముం దస్తుగా బోరుబావుల కింద పచ్చిగడ్డి వేసుకునే పరిస్థితి నెలకొంది. అటు అరకొర పంటసాగుకు, ఇటు పశుగ్రాసానికి సరిపడ నీరులేక రైతున్న తీవ్ర ఆందోళన చెందుతున్నాడు.

తాగునీటికి కొరతే

లక్కిరెడ్డిపల్లె మండలంలో చాలా గ్రామాలలో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. ప్రజలకు తాగడానికి నీరులేని పరిస్థితిలో ట్యాంకర్ల ద్వారా నీటిని సర ఫరా చేసే పరిస్థితులు నెలకొన్నాయి. చాలా గ్రామా లలో గత మే మాసంలో తీవ్ర వర్షాభావ పరిస్థి తులు నెలకొన్న నేపథ్యంలో మామిడి తోటలు సైతం ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం రైతన్నను ఆదుకోవడానికి ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి. లేని పరిస్థితులలో రైతులు పూర్తిగా నష్టపోయే పరిస్థితులు కొనసాగగా తప్పడం లేదని పలువురు రైతు సంఘం నాయ కులు తెలియజేస్తున్నారు.



నీరు లేక వెలవెలబోతున్న చెరువులు



వర్షాలు లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్న బోరు, డ్రిప్ సిస్టమ్

వర్షాలు లేక కూలీకి వెళ్తున్నాను



నాకు 2.50 ఎకరాలు పొలం ఉంది. పంట సాగు చేసుకుందాం అనుకుంటే గత ఏడాది నుంచి వర్షాలు లేక బీడు పెట్టుకున్నాను. వేరుశనగ, కంది సాగు చేయాలి అంటే ఎకరాకు రూ. 20 వేలు పైబడి ఖర్చులు వస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించలేదు. అప్పులు చేసి పం టలు సాగు చేసుకోలేని పరిస్థితి. ప్రతిరోజు కూలీకి వెళ్తూ కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నాను. బతుకుదెరువు కోసం కువైట్‌కు వెళ్లి రెం డేళ్ల క్రితం వచ్చేశాను. ఇక్కడ వర్షాలు లేక కరువు నెలకొంది.

– గణపతి, రైతు, ఈడిగపల్లి, అనంతపురం గ్రామం

తిండిగింజల కోసం..



తిండిగింజలు కోసం రూ. 10వేలు ఖర్చు చేసి వరినారు పోసుకున్నాను. తీరా చూస్తే రెండు నెలలు అవుతున్నా చినుకు జాడ లేక వరినాట్లు వేసుకోవడానికి నారు కూడా ముదిరిపోతుంది. రెండు ఎకరాలు వేరుశనగ వేశాను. ఇప్ప టికే రూ. 50 వేలు ఖర్చు అయ్యింది. వర్షాలు లేక చెట్లు కూడా వాడిపోతున్నాయి. ప్రభుత్వం రూపాయి పెట్టుబడి సాయం ఇప్పటి వరకు అందించలేదు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

– పిచ్చిరాజు, రైతు, మద్దిరేవుల

ఖరీఫ్ సీజన్ ముగిసింది



మండలంలో ఖరీఫ్ సీజన్ ముగిసింది. రైతులకు ప్రత్యామ్నాయ పంటలైన ఉలవ, అలసంద, కొర్రలు, జొన్నలు వంటి విత్తనాలకు కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు రాగానే ఎన్ని విత్తనాలు కావాలనే వివ రాలు నివేదిస్తాం. 1934 హెక్టార్లు వేరుశనగ సాధారణ సాగు కాగా, 249 హెక్టార్లలో సాగులో ఉన్నది. 239 హెక్టార్లు కంది సాధారణ సాగు కాగా, 10 హెక్టార్లు మాత్రమే సాగైంది. 500 హెక్టార్లు వరి సాధారణ సాగు కాగా ఇప్పటి వరకు 10 హెక్టార్లలో మాత్రమే రైతులు వరి సాగు చేసుకున్నారు.

– రమేష్ బాబురావు, వ్యవసాయ అధికారి, లక్కిరెడ్డిపల్లె

5న ఇంటర్వ్యూలు

రాయచోటి (జగదాంబసెంటర్): రాయచోటిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో ఇంగ్లీషు, గణిత విభాగంలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేసేందుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.హైదరాలి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. నెట్, స్లెట్, పీహెచ్‌డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వ నున్నట్లు చెప్పారు. ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

117 జీఓను రద్దు చేయాలి

లక్కిరెడ్డిపల్లి: ప్రభుత్వ పాఠశాలకు గుదిబండగా మారిన జీఓ నంబర్ 117ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని టీఎస్‌యూఎస్ ఉపాధ్యాయ సం ఘం సంజీవరెడ్డి, కార్యదర్శి వీరాంజనేయులు, ప్రదాన కార్యదర్శి రామచంద్ర పేర్కొన్నారు. ఈమే రకు గురువారం రవాణా క్రీడాశాఖ మంత్రి రాంప్ర సాద్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలవారీ ప్రమోషన్లు కల్పించాలని, కస్తూర్బాగాంధీ, ఎస్ఎస్ఏ సిబ్బందిని ఎండీసీ సిబ్బందిగా మార్పు చేయాలని కోరారు. ప్లస్ టు పాఠశాలలో బోధనకు ఆటంకం కలగకుండా పదోన్నతులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

పారిశుధ్య పనులు వేగవంతం



పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బంది

రామాపురం: మండలంలోని పొత్తుకూరుపల్లెలో సర్పంచ్ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య పనులు వేగవంతం చేయించారు. కొత్తప ల్లి వీధుల్లో చెత్తాచెదారం, దిబ్బలు, ముళ్లకంపలు తొలగించి బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లించారు. కొత్తపల్లి నుంచి గువ్వలచెరువు వరకు రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలు, ముళ్ల తొలగించారు. గువ్వలచెరువు పైభాగం నుంచి నాయుని చెరువుకు వచ్చే సప్లై ఛానల్‌లో ముళ్ల పొదలను జేసీబీతో తీసి వేయించారు. అన్ని పల్లెల్లో పారిశుధ్య పనులు చేప ట్టినట్లు అధికారులు తెలిపారు.

లింగంపల్లెలో 'పొలంబడి'

సిద్దవటం: మండలంలోని లింగంపల్లె గ్రామంలో గురువారం ఇండ్ గ్యాప్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించామని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచా లకులు నాగరాజ తెలిపారు. సిద్దవటం మండలం టక్కోలు రైతు సేవాకేంద్రం పరిధిలోని ఖాజీపల్లె, డేగ నవాండ్లపల్లె, మంగళవాండ్లపల్లె, కడపాయపల్లె, లిం గంపల్లె గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసం దర్భంగా మాట్లాడుతూ విచక్షణారహితంగా రసాయ నిక ఎరువులు వాడటం వల్ల భూములు చౌడు భూములుగా మారుతున్నాయన్నారు. జింక్ లోపం కూడా గమనించినట్లు చెప్పారు. జింక్ లోపం నివార ణకు ఎకరాకు జింక్ సల్ఫేట్ 20కిలోలు వాడాలన్నారు. డేగనవాండ్లపల్లె గ్రామానికి చెందిన లింగాల రెడ్డెయ్య రెడ్డి వరినారును పరిశీలించి నారు కొనలను తుంచి నాటాలని, కాలిబాటలు తీయాలని తెలిపామన్నారు. అనంతరం ఆయన ప్రకృతి వ్యవసాయ విధానంపై రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సహాయకులు వం శీ, శివపణీంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చిన్నక్క, సుందరయ్య, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



రాయచోటిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



రైల్వేకోడూరు అర్బన్ : అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ..

రాయచోటి అర్బన్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ నేత రామాంజనేయులు తెలిపారు. గురువారం స్థానిక అంబేడ్కర్ చిత్రపటం వద్ద ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులాలకు రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ దశాబ్దాలుగా చేస్తున్న పోరాటం ఫలించిందన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు వంగిమళ్ల రమణయ్య, వీరబ ల్లి వెంకటరమణ, మాజీ కార్యదర్శి రాజా, టీచర్ రోశయ్య, ఎంఈఎఫ్ హరిబాబు, నేతలు దొడ్డి సురేష్, రమణ, మాతయ్య, డీలర్ రమణ, రామక్రిష్ణ, విద్యార్థి సంఘం నేత సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంతోషకరం

రాయచోటి (జగదాంబ సెంటర్) : మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మ క తీర్పు వెల్లడించడం చాలా సంతోషకరమని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పెద్దపల్లి శేఖర్ తెలిపారు. రాయచోటిలో ఆయన మాట్లాడారు.

సుండుపల్లెలో సంబరాలు

సుండుపల్లె : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు న్యాయబ ద్ధమైన తీర్పు వెలువరించిందని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు.గురువారం సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మహదేవ మాదిగ, ఎంఎస్సీ రాష్ట్ర నాయకులు.. మహజన సోషలిస్టు పార్టీ పల్లం నాగేం ద్ర, ఎంఎస్సీ జిల్లా నాయకులు నాగరాజు మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వర మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సద్దల నవీన్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ధర్మానిదే విజయం

రైల్వేకోడూరు అర్బన్ : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరమని, ధర్మమే గెలిచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంబడి రాధాకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవ త్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని ప్రాణ త్యాగాలతో అమరులైన మాదిగ బిడ్డలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చెంగయ్య, పెంచలయ్య, హరిబాబు, రాజశేఖర్, శివయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్ విద్యార్థులు రోల్ మోడల్‌గా ఎదగాలి

మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



స్కౌట్స్ విద్యార్థులతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

సంబేపల్లి : స్కౌట్ విద్యార్థులు క్రమశిక్షణ పెంపొందిం చుకొని రోల్ మోడల్‌గా ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని స్కౌట్ విద్యా ర్థులు, అధికారులతో కలిసి గురువారం నిర్వహించిన ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ డే వేడుకల్లో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని, ప్రపంచ స్థాయి పౌరులుగా ఎదిగేందుకు స్కౌట్స్ ఉపయోగప డుతుందన్నారు. అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరి నరసింహారెడ్డి, ఓబుల్‌రెడ్డి, లక్ష్మీకర్, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

సంబేపల్లి : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పింఛనుదారులకు ఎన్‌టీఆర్ భరోసా కింద నగదును గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు తమకు ఇళ్లు, పెన్షన్ మంజూరు చేయాలని ఆయనకు విన తిపత్రం సమర్పించారు. అర్హతగలిగిన వారు దరఖాస్తు చేస్తే పరిశీలించి పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అంబేడ్కర్ కాలనీలోని సీతారామాలయంలో పూజలు జరిపారు. ప్రముఖ న్యాయవాది ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పం చ్‌లు ప్రభాకర్‌నాయుడు, నాగేశ్వర్ నాయుడు, శశిధర్ రెడ్డి, గోపాల్, సుబ్బారెడ్డి, బసిరెడ్డి పాల్గొన్నారు.

లోక్‌సభలో నందలూరు స్టీమ్ ఇంజిన్ లోకోషెడ్ అంశం!

రాజంపేట : లోక్‌సభలో తిరుపతి ఎంపీ గురుమూ ర్తి (వైఎస్సార్‌సీపీ) నందలూరులోని స్టీమ్ ఇంజిన్ లోకోషెడ్ అంశాన్ని బుధవారం ప్రస్తావించారు. సోమవారం 'చరిత్ర ఆనవాళ్లు మాయం' అంశంపై సాక్షి కథనం వెలువడిన సంగతి తెలిసిందే. ఈ కథనం చెన్నై, ఉభయ జిల్లాలతోపాటు పలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. తిరుపతి నం దలూరు లోకో షెడ్ గురించి రెండోసారి లోక్ సభలో ప్రస్తావనకు రావడంతో జిల్లా వాసుల్లో ఆశలు పెరిగాయి. నందలూరు రైల్వే కేంద్రం ప్రాముఖ్యతను పరిగననలోకి తీసుకని రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని ఎంపీలు కోరారు. గతంలో లోక్‌సభలో రాజంపేట ఎంపీ పీవీ.మిథున్‌రెడ్డి నం దలూరు స్టీమ్ ఇంజిన్ లోకోషెడ్, రెడిమేడ్ వన రులను రైల్వే సద్వినియోగపరుచుకోవాలని, ప్రత్యామ్నాయ రైల్వే పరిశ్రమను ఏర్పాటుచే యాలని కోరిన సంగతి తెలిసిందే. రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి నందలూరు రైల్వే కేంద్రం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అన్ని రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని రైల్వే సహాయమంత్రి సోమన్న ను కలిసి కోరిన సంగతి తెలిసిందే. తాజాగా నంద లూరు, రాజంపేట, ఓబులవారి పల్లె, రైల్వేకోడూరు స్టాపింగ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి కోరారు.



నందలూరు స్టీమ్ ఇంజిన్‌లోకోషెడ్ (ఫైల్)

రైల్వే సమస్యలపై ఎంపీల కృషి



నందలూరు, రాజంపేట ప్రాంత రైల్వే సమస్యలపై ఎం పీలు పీవీ.మిథున్‌రెడ్డి, గురుమూర్తి, మేడా రఘునాథ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే రైల్వే మం త్రిత్వ శాఖ, రైల్వే బోర్డు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. లోక్‌సభలో తిరుపతి ఎంపీ గురుమూర్తి ఈ ప్రాంత రైల్వే స్టేషన్లలో రైళ్ల హాల్టింగ్‌ను కోరడం అభినందనీయమం. రైల్వేపరంగా చరిత్ర కలిగిన నందలూరు స్టీమ్ లోకోషెడ్ అంశం మరోసారి ప్రస్తావించడం అభినందనీయం.

– ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే, రాజంపేట

రైళ్ల హాల్టింగ్ పునరుద్ధరణపై స్పందన అపూర్వం



రాజంపేట, నందలూరు, ఓబులవారిపల్లె, కోడూరు రైల్వే స్టేషన్లలో పలు రైళ్ల హాల్టింగ్ పునరుద్ధరణపై మన ప్రాంత ఎంపీలు మిథున్‌రెడ్డి, గురుమూర్తి, మేడా రఘునాథరెడ్డి స్పందన అపూర్వం. కోవిడ్ ముందు ఏ విధంగా రైళ్లకు హాల్టింగ్ ఉందో.. అదే విధంగా కొనసాగించాలని లోక్స భలో రైల్వే మంత్రిత్వ శాఖకు ఆయన తెలపడం హర్షణీయం. అధికారంలో ఉన్న ఎన్‌డీఏ సర్కారు ఎంపీలు లేవనెత్తిన సమస్యను పరిష్కరించాల్సిన ఆవ శ్యకత ఉంది.

– పోలా శ్రీనువాసులరెడ్డి, చైర్మన్, మున్సిపాలిటీ, రాజంపేట

సుప్రీం కోర్టు తీర్పు చరిత్రాత్మకం

రాజంపేట టౌన్ : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అను కూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మ కమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు తెలిపారు. స్థానిక బీజేపీ కార్యాల యంలో గురువారం పార్టీ నాయకులు మిఠాయిలు తినిపించుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను బీజేపీ స్వాగతిస్తోంద న్నారు. అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల న్యాయం జరిగు తుందన్నారు. వర్గీకరణ కు మందకృష్ణమాదిగ చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు టీ.హరిప్రసాద్, గాజుల శ్రీనివాసులు, పీ.పాపయ్య, వీవీ.రమణ, పెనుగొండ రమణ, రెడ్డయ్య, లక్ష్మీనారాయణ, కె.చిన్నయ్య, నరసింహులు పాల్గొన్నారు.

తల్లి పాలు అమృతతుల్యం

రైల్వేకోడూరు అర్బన్ : తల్లి పాలు అమృతతుల్యమ ని, బిడ్డకు శ్రేయస్కరమని సబ్‌కలెక్టర్ మైకోమ్ నిధియా తెలిపారు. గురువారం స్థానిక మండల సభాభవనంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో బాగంగా అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డలకు తల్లి పాలు పట్టిచడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.తల్లిపాలే బిడ్డలకు మొదటి టీకా అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎం పీడీఓ సుబ్రమణ్యం, సీడీపీఓ సౌభాగ్య, కార్యక ర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలతో ఆరోగ్యం

చిట్వేలి : బిడ్డలకు తల్లిపాలకు మించిన ఆహారం మరొకటి లేదని, తల్లులందరూ తమ బిడ్డలకు పాలు తాగించాలని ఐసీడీఎస్ సిడిపిఓ రాజేశ్వరీ తల్లులకు పిలుపునిచ్చారు. మహిళా శిశు సంక్షే మశాఖ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ చిట్వేలి ప్రాజె క్టులోని అంగన్ వాడీ కేంద్రాలలో గురువారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. కెవిఎస్ అగ్ర హారంలో జరిగిన కార్యక్రమంలో సీడీపీఓ, మెడికల్ ఆఫీసర్ అన్సారీలు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ కల్తీలేని ఆహారం ఏదైనా ఉందంటే అది తల్లుపాలు మాత్రమే అన్నారు. డాక్టర్ అన్సారీ మాట్లాడుతూ పాలు తాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యం బాగుంటుం



రైల్వేకోడూరు అర్బన్ : మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ మైకోమ్ నిధియా



ఓబులవారిపల్లె తల్లిపాల వారోత్సవాల పోస్టర్లను ప్రదర్శిస్తున్న వైద్యాధికారి రాజశేఖర్, సిబ్బంది



రాజంపేట రూరల్ : ర్యాలీని ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శేఖర్

దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్–1 సూపర్ వైజర్లు విశాలాక్షి, సురేఖారాణి, పిహెచ్ ఎన్ విజయకుమా రి, అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

ఓబులవారిపల్లె : తల్లిపాలే బిడ్డలకు శ్రీరామరక్ష అని వైద్యాధికారి రాజశేఖర్ పేర్కొన్నారు. గురు వారం ముక్కావారిపల్లి ఆరోగ్య కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువుకు తల్లిపాలు పట్టించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కేం ద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలలో వ్యాధి నిరోధకశక్తి

రాజంపేట రూరల్ : తల్లి ప్రసవించిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు అందిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సానే శేఖర్ పిలుపునిచ్చారు. స్థానిక ఏరియా ఆసుప త్రిలోని పీపీ యూనిట్ విభాగంలో గురువారం వైద్యులకు, ఆశావర్కర్లకు, ఏఎన్ఎంలకు తల్లిపాలో త్సవాల ఆవశ్యకతను ఆయన వివరించారు. అనం తరం ఏరియా ఆసుపత్రి ఆవరణలో ప్రతిజ్ఞ చేయిం చారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు.కార్యక్ర మంలో పీపీ యూనిట్ వైద్యాధికారులు వికాస్, లక్ష్మిప్రసన్న, వైద్యాధికారి సౌజన్య, ఈడిగపాళెం, మన్నూరు వైద్యాధికారులు అశోక్ చైతన్య, స్వర్ణ లత, టీబీ సూపర్ వైజర్ పిల్లి జయప్రకాష్, ఆశావ ర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

రాజంపేట రూరల్ : తల్లి బిడ్డకు అందించే ముర్రు పాలు అమృతం వంటివి అని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ వై. సుజామణి తెలియజేశారు. స్థానిక ఈడి గపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ కే రాణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఆరు నెలలు వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే తాపించాలని తెలిపారు.

తల్లిపాలు అమృతంతో సమానం

రామాపురం : బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి పేర్కొన్నారు. గురువారం మండలం లోని చిట్లూరు సెక్టార్ మిద్దకాడపల్లెలోని అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లికి రొమ్ము కేన్సర్ , గర్భకోశ కేన్సర్ రాకుండా నివారించుకోవ చ్చునన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వై జర్ తులసమ్మ, పద్మరాణి, హుసేనమ్మ, సుజాత రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.